క్లుప్తంగా

నేడు చాగల్లులో వై ఏపీ నీడ్స్ జగన్

ఉలవపాడు: మండల పరిధిలోని చాగల్లులో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతురాజు, జేసీఎస్ కన్వీనర్ ధనకోటేశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తారన్నారు. గ్రామ పరిధిలోని సచివాలయ కన్వీనర్లు వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని తెలిపారు.

వలేటివారిపాలెం: మండలంలోని కలవళ్ల గ్రామ సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించనునట్లు ఎంపీడీఓ రషీక్అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యాక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది వలంటీర్లు, గ్రామస్తులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

కందుకూరు: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం పట్టణంలో నేడు పునఃప్రారంభమవుతుందని జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్ ఆదివారం తెలిపారు. విరామం అనంతరం మూడవ విడతలో భాగంగా సోమవారం కోటువారిస్ట్రీట్‌లోని 2వ సచివాలయం వద్ద జరుగుతుందని తెలిపారు. అలాగే 12వ తేదీ బిలాల్‌నగర్ సచివాలయం, 13వ తేదీ ఐఎస్ రావు నగర్ సచివాలయం, 14వ తేదీ సుల్తాన్‌మొహిద్దీన్‌నగర్ సచివాలయం వద్ద జరుగుతుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రాళ్లపాడు నీటిమట్టం 13.8 అడుగులు



ప్రాజెక్టులో 13.8 అడుగులకు చేరిన నీరు

లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 13.8 అడుగులకు చేరుకున్నట్లు ప్రాజెక్టు డీఈ లక్ష్మీనారాయణ తెలిపారు. తుఫాను ప్రభావంతో కురిసిన వర్షానికి 4 అడుగులు మాత్రమే ప్రాజెక్టుకు వచ్చినట్లు చెప్పారు. వర్షానికి ముందు 9.7 అడుగులు ఉన్నట్లు చెప్పారు. పూర్తి సామర్థ్యం 21 అడుగులు కాగా ప్రస్తుతం 13.8 అడుగులు మాత్రమే నీరు చేరింది. గత నాలుగేళ్ల నుంచి ప్రాజెక్టు నీటిమట్టం పూర్తి సామర్థ్యం ఉండడంతో కుడి, ఎడమ కాలువల పరిధిలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. అయితే రెండేళ్లు వరి, రెండేళ్లు పత్తి పంటను రైతులు సాగు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా సోమశిల జలాలు ప్రాజెక్టుకు వచ్చాయి. ఈ సంవత్సరం సోమశిల జలాశయంలో నీరు తక్కువగా ఉండడంతో ఉత్తర కాలువకు నీటిని విడుదల చేయలేదు. తుఫాన్ ప్రభావాలతో భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నీరు చేరినట్లైతే రైతులు వరినార్లు పోసేందుకు సిద్ధంగా ఉన్నారు.

అంగన్‌వాడీలో ఆటపాటలతో విద్య



అంగన్‌వాడీలో ఆట వస్తువుల ప్రదర్శన

జరుగుమల్లి: అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 6 ఏళ్లలోపు పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను బోధిస్తున్నట్లు సూపర్‌వైజర్ ఎస్.విజయ తెలిపారు. ఆదివారం ఎస్.ఎన్ కంద్రిక, తూమాడు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ.. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంతోపాటు గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.రాయకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రమేష్, కామేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, సర్పంచి బొట్లగుంట మాల్యాద్రి, తూమాడు సర్పంచి వాసా విజయలక్ష్మి, సచివాలయ కార్యదర్శులు పోకూరి అశోక్‌బాబు, డి.మౌనిక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బుద్ధ విహారాలతో మానవత్వం పెంపొందుతుంది



మాట్లాడుతున్న డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి

సింగరాయకొండ(మర్రిపూడి): బుద్ధ విహారాల ద్వారా యువతలో మానవత్వం పెంపొందుతుందని, యువకులు ఈ విహారాలను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని పాకల రోడ్ జంక్షన్ వద్ద ఆదివారం దమ్మ చక్రబుద్ధవిహార ట్రస్ట్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బౌద్ధతాత్విక రచయిత బొర్రా గోవర్ధన్ విహారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విహార అధ్యక్షుడు అల్లు వెంకటేశ్వర్లు, డాక్టర్ మర్రి ధనుంజయ నాయుడు, అల్లు రామనర్సయ్య, అంబేడ్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు పులగర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వన భోజనాలు



ముస్సిపల్ చైర్మన్ గఫార్‌ను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘ నాయకులు



చిన్నారుల కోలాట నృత్య ప్రదర్శనలు

కనిగిరి రూరల్: ముదిరాజ్‌లంతా ఐక్యతగా ఉండి, రాజకీయంగా చైతన్యవంతులు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక కేటీఆర్ స్కూల్ ఆవరణలో ఆదివారం నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ కార్తీక వనభోజనోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మ వెంకట్రామయ్య, ముదిరాజ్ సంఘ నాయకులు ఈర్ల విజయరామరాజు, ఇండ్లా కోటేశ్వరరావు, ఈర్ల గురవయ్య, పందిళ్ల శ్రీనివాసులు, ఏడుకొండలు, పదింటి శ్రీనివాసులు, ఝాన్సీ, మాసిపల్లి రామయ్య, కొంగల ప్రసాద్,



వనభోజనాల్లో పాల్గొన్న వడియరాజులు

బీసీ సంఘ నాయకులు ఎస్‌కే నాయబ్ రసూల్, పట్నం నర్సింహులు, మదర్ థెరిస్సా సేవాసమితి అధ్యక్షుడు సయ్యద్ రసూల్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్య ప్రదర్శలు జరిగాయి. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఎంతో ఉత్సాహ భరితంగా సాగిన కార్యక్రమాలను ఆహూతులు తిలకించారు.

భైరవకోనలో వడియరాజుల కార్తీక వనభోజనాలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం భైరవకోనలో ఆదివారం కార్తీకమాసం సందర్భంగా వడియరాజుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తన్నీరు ఆంజనేయులు ఆధ్వర్యంలో 9వ కార్తీక వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యువతులకు మ్యూజికల్ చైర్స్, లెమన్‌స్పూన్, పలుపోటీలు నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ వనభోజనాల కార్యక్రమం అందరు కలిసిమెలసి ఉండాలనే లక్ష్యంతోనే పెద్దలు ఇలాంటివాటిని ఆనవాయితీగా కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో



ఐక్యతను చాటుతున్న ముదిరాజ్ నాయకులు



ఆటల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వడియరాజుల రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు

సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తన్నీరు వెంకటక్రిష్ణ, పల్లపు హనుమంతరావు, తమ్మిశెట్టి కిషోర్, కుంచాల రాంబాబు, పల్లపు రమాదేవి, జిల్లా అధ్యక్షుడు వీరసాయి, వివిధ మండలాల అధ్యక్షుడు వేముల సుబ్బారావు, కుంచాల రాంబాబు, వడియరాజులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు అండగా ఉంటాం

● పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు

టంగుటూరు: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పొగ తోటలకు బోర్డు నుంచి సహాయక సహకారాలు తప్పనిసరిగా అందజేస్తారని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు అన్నారు. స్థానిక వేలం కేంద్రం పరిధిలోని జమ్ములపాలెం, కాకుటూరివారిపాలెం, పాలేటిపాడు, తుమాడు, కె. ఉప్పలపాడు గ్రామాల్లో దెబ్బతిన్న పొగాకు తోటలను ఆదివారం శ్రీధర్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈడీ శ్రీధర్‌బాబు రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసున్నారు. తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన తోటల్లో వర్షం నీటిని తొలగించి, బోర్డు వారి సూచనల మేరకు తగిన మోతాదులో మందులు పిచికారీ చేయాలని సూచించారు. తీవ్రంగా దెబ్బతిన్న పంటలను అంచనా చేసి పొగాకు బోర్డు నుంచి



కాకుటూరివారిపాలెంలో పొగాకు తోటలను పరిశీలిస్తున్న బోర్డు ఈడీ శ్రీధర్‌బాబు

సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు మెంబర్ బొడపాటి బ్రహ్మయ్య, ఆర్‌ఎం లక్ష్మణరావు, వేల నిర్వహణాధికారులు అట్లూరి శ్రీనివాసరావు, రామాంజనేయులు, ఎస్జీఓ సిద్ధరాజు, రైతు నాయకులు, పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

కందుకూరు: సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన సీపీఐ శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని, నల్లధనం బయటపెడతానని నోట్లు రద్దు చేసిన కేంద్రం ప్రజలను ఇబ్బందులు పెట్టిందే తప్ప నల్లధనం తీసుకురావడం విఫలమైందన్నారు. ప్రజా ధనాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని చెప్పారు. వాటిని తిప్పికొట్టేలా సీపీఐ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలిచినా ఓట్ల శాతం మాత్రం భారీగా తగ్గిందని, దీన్ని బట్టి కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేఖత వ్యక్తమవుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రైతు సంఘ రాష్ట్ర



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

నాయకులు కె.వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు ప్రాంతాలను గుర్తించి రైతులను ఆదుకోవాలన్నారు. సీపీఐ సహాయ కార్యదర్శి పి.బాలకోటయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్‌బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, కార్యదర్శివర్గ సభ్యులు షేక్ హుస్సేన్, ఎం లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షుడు కలవకూరి హరిబాబు, శాఖా కార్యదర్శులు నత్తా రామారావు, బొల్లాజుల బాలబ్రహ్మాచారి, నీటిశెట్టి నర్సయ్య, రవి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కనిగిరి రూరల్: మండలంలోని దిరిశవంచ, చల్లగిరిగిల్ల గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానమంత్రి వీడియో సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు మాట్లాడుతూ పలు శాఖల ద్వారా అమలు జరుగుతున్న 17 రకాల ప్రభుత్వ పథకాలు, వాటి లబ్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పి.జోష్నా దేవి, ఈఓపీఆర్‌డీ ఓ అన్నమ్మ, కార్యదర్శి అరవిందా, వైద్యాధికారి దాదా షరీఫ్, ఏపీఎం జీవరత్నం, ఫకృద్దీన్, జె.శ్రీనివాసులు, బీజేపీ జిల్లా కోఆర్డినేటర్ దామోదర్, ముప్పూరి శ్రీనివాసులు, హరికృష్ణా, సర్పంచ్‌లు, జి.వెంకటేశ్వర్లు, జె.స్వర్ణబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు

వైభవంగా కాళహస్తీశ్వరుని కల్యాణం

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు గ్రామంలో వెలసియున్న కాళహస్తీశ్వరస్వామి కళ్యాణం ఆదివారం కన్నులపండువగా జరిగింది. కార్తీకమాసం సందర్భంగా జ్ఞానప్రసూనాంబ కాళహస్తీశ్వరునికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిపారు. వేదపండితులు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ భక్తజన సమూహం మధ్య మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ తాళిబొట్టు భక్తులకు చూపించి కళ్యాణం జరిపించారు. అనంతరం భక్తులు తీర్ధ ప్రసాదాలు అందించారు.



కాళహస్తీశ్వరునికి ప్రత్యేక పూజలు



హాజరైన భక్తులు

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న వైద్యాధికారిణి రమ్యజ్యోతి

ఉలవపాడు: కేంద్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కరేడు పీహెచ్‌సీ వైద్యాధికారి రమ్యజ్యోతి అన్నారు. ఉలవపాడుతోపాటు మన్నేటికోట గ్రామాల్లో వికసిత్ సంకల్పయాత్ర వాహనం విచ్చేసిన సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన కెజీబీవీ, సమగ్ర శిక్షానిర్వహణ, మోడల్‌స్కూల్స్ లాంటి వాటి ద్వారా విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వృత్తి విద్యాశిక్షణ లాంటి కార్యక్రమాలతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు బాలికా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటి గురించి అవగాహన కల్పించుకోవాలని తెలియచేశారు. అనంతరం పీఎంవై కార్డులు అందచేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాదరావు, సర్పంచ్ నాగలక్ష్మి, వ్యవసాయాధికారి తిరుమల జ్యోతి, పంచాయతీ కార్యదర్శి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం



కాన్పు తదనంతరం తల్లి బిడ్డలతో అంబులెన్స్ సిబ్బంది

వలేటివారిపాలెం: మండలంలోని నూకవరం గ్రామానికి చెందిన మల్లెం కొండమ్మ రెండవ కాన్పు పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108కి ఫోన్ చేయడంతో అంబులెన్స్ సిబ్బంది గ్రామానికి చేరుకొని కొండమ్మను కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకుతరలించారు. అక్కడి నుంచి కాన్పు నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తున్న క్రమంలో నొప్పులు రావడంతో అంబులెన్స్ సిబ్బంది మార్గమధ్యంలోఅంబులెన్స్‌లోనే కాన్పు చేశారు. ఆడబిడ్డ పుట్టిందని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండటంలోఅంబులెన్స్ సిబ్బంది ఈఎన్‌టీ మేనకప్రసాద్, డ్రైవర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కోటి హనుమాన్ చాలీసా



పారాయణంలో పాల్గొన్న స్వాములు

కందుకూరు: పట్టణంలోని జనార్దనస్వామి దేవస్థానంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామచరణ్ హనుమత్ సేవా సంఘం ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా సాగింది. హనుమాన్ మాలధారణ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో భాగంగా అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో 108 మనుమాన్ చాలీసా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామికి పంచామృత అభిషేకం అనంతరం కన్నుల పండుగగా అలకరించారు. ఈ సందర్భంగా చావా నాగేశ్వరరావు గురుస్వామి భజన బృందం హనుమాన్ చాలీసా పారాయణం, గాణామృతం భక్తులను అలరించింది. స్వాముల రామనామస్మరణ ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ఆలయ ఈఓ బైరాగిచౌదరి, గురుస్వామి హనుమాన్ ప్రసాద్, హనుమాన్ స్వాములు, గోవిందస్వాములు, శివస్వాములు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

కనులపండువగా అయ్యప్ప అంబళిపూజ



అరటిబోదెలతో నిర్మించిన ప్రత్యేక మందిరం వద్ద పూజలు



అశ్వాలపై స్వామివార్ల ఉత్సవమూర్తుల గ్రామోత్సవం

పామూరు: స్థానిక అయ్యప్ప ఆలయం వద్ద హరహర సుతుడు అయ్యప్ప అంబళిపూజ ఆదివారం రాత్రి కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్ప ఆలయం వద్ద నుంచి అయ్యప్ప, విఘ్నేశ్వరుడు, సుబ్రమణ్యేశ్వరస్వామి, వెంకటేశ్వరస్వామి, లక్ష్మీదేవిల పంచలో విగ్రహమూర్తులకు 5 గుర్రాలపై అయ్యప్పమాలధారులు పట్టణంలోని ప్రధానవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. వారితో పాటు మరికొంతమంది మాలదారులు తలపై కలశాలతో, మహిళలు జ్యోతులతో గ్రామోత్సవంలో పాల్గొనగా కేరళ వాయిద్యాలు, ప్రత్యేక ఆకర్షణంగా నిలిశాయి. అంబళిపూజ సందర్భంగా అరటిబోదెలతో నిర్మించిన ప్రత్యేక మండపాలలో ఉత్సవం నిర్వహించిన దేవతా మూర్తులను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప పడిపూజ సందర్భంగా గురుస్వామి కార్తీక్, పట్టాభి వేదమంత్రాలతో అయ్యప్ప ఉత్సవమూర్తికి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం మెట్లపూజ నిర్వహించి పడిని వెలిగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయగా వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ మాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు. పడిపూజల్లో దేవస్థాన గౌరవాధ్యక్షుడు విశ్వనాధుని మణికంఠ సత్యనారాయణ, రెడ్డిసంఘం నాయకులు బైరెడ్డి జయరామిరెడ్డి, చైర్మన్ గుత్తి వెంకట రాజా, కావేటి సుబ్బయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, మలినేని శ్రీను, నాయకులు పాల్గొన్నారు.



భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మహోన్నత వ్యక్తి రావూరి అయ్యవారయ్య



రావూరి అయ్యవారయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న టుబాకో బోర్డు ఈడీ శ్రీధర్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు

టంగుటూరు: అంచెలంచెలుగా ఎదిగిన మహోన్నత వ్యక్తి రావూరి అయ్యవారయ్య అని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు కొనియాడారు. మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో టంగుటూరు మాజీ వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు, వైఎస్సార్ సీపీ నేత రావూరి అయ్యవారయ్య మూడో వర్ధంతిని పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జమ్ములపాలెం గ్రామానికి, టంగుటూరు మండల అభివృద్ధికి అయ్యవారయ్య కృషి చేశారని పేర్కొన్నారు. అయ్యవారయ్య ఆశయాలను కుమారులు నెరవేర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టంగుటూరు సొసైటీ అధ్యక్షుడు రావూరి ప్రవీణ్ కుమార్, సూదనగుంట శ్రీహరిరావు, మాజీ సర్పంచి సూదనగుంట నారాయణరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, పొగాకు బోర్డు మెంబర్ బొడపాటి బ్రహ్మయ్య, ఆర్‌ఎం లక్ష్మణరావు, వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

● మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ గిరిజనుల బాలుర ఆశ్రమం పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ, హక్కుల అణిచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రతి మనిషికి పుట్టుకతోనే స్వేచ్ఛ, స్వీయ భద్రత, భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటాయని తెలిపారు. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య మాట్లాడుతూ మానవ హక్కులను ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం శిక్షపడుతుందని తెలిపారు. భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణ, దాడులు జరగకుండా అడ్డుకున్నప్పుడే మానవ హక్కుల పరిరక్షణ జరిగినట్లు అని వివరించారు. సమాజంలో జీవించే హక్కులే మానవ హక్కులని తెలిపారు. విద్యా హక్కు, జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కులపై అవగాహన కల్పించారు. హాస్టల్ వెల్ఫేర్ అధికారి రవి చంద్ర, న్యాయవాది షాహిద్, పారాలీగల్ వలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

వైభవంగా మహానివేదన, గోపూజ



మహానివేదనతో ప్రదక్షిణలు చేస్తున్న అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు



గోపూజలో పాల్గొన్న అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం మహానివేదన, గోపూజ రుత్వికులు మంకాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గోవుకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ముందుగా నారాయణ స్వామి మూలవిగ్రహమూర్తికి అభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి గర్భాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు ముడుమాల నారాయణరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మంచికంటి మధు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.